



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు 03


### విద్యార్థులకు నాణ్యమైన

## విద్య బోధన అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవితో కలిసి అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్‌కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో 10వ తరగతిపై కార్యచరణ, నాణ్యమైన విద్యాబోధన, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),ఇన్చార్జి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ( మిగితా...2లో )




### ఈ నెల 13న ఉచిత

## హోమియోపతి వైద్య శిబిరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్10,సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలి



### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్**

సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జిదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బుతో రోడ్డుకు మరమ్మతులు

**కడెం, అక్టోబర్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట నుండి కొత్త మద్దిపడగ వరకు రోడ్డు మార్గం గుంతల మయమై వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన జడ కృష్ణయ్య, లశెట్టి శేఖర్ సహృదయంతో ముందుకు వచ్చి, సుమారు రూ. 50 వేలు వెచ్చించి రోడ్డు వద్ద మొరం,కంకరను తెప్పించి రోడ్డు మార్గాన్ని బాగు చేయించి మంచి మనసును చాటుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు





## రౌడీ షీటర్ల ప్రవర్తనను ప్రతివారం పరిశీలించాలి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**




**- శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించే వారి వివరాలు తీసుకొని బైండోవర్ చేయాలి - విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధులు కీలకం.- సన్మార్గంలో ఉన్న, ప్రవర్తన మార్చుకున్న రౌడీలపై, రౌడీ షీట్ ఎత్తివేసేల చర్యలు చేపట్టాలి - ప్రతి ఒక్క నిందితుడి వేలిముద్రలను సేకరించి నమోదు చేయాలి - ఎస్పీ అఖిల్ మహాజన్**

అమాయక ప్రజలను వేధించే, హింసించే మరియు వారి వద్ద దౌర్జన్యంతో డబ్బులు వసూలు చేసే రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల లను, కేడీ లను ఉక్కు పాదంతో అణచివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం తో మరియు ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ( మిగితా...2లో )

### క్రీడలతో స్నేహభావం

## పెంపొందుతుంది

**బెల్లంపల్లి, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

క్రీడా పోటీల ద్వారా పలు ప్రాంతాల వ్యక్తుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని బెల్లంపల్లి ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి అన్నారు. (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో నియర్ బై బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకుడు ప్రకాష్ రావు, ఏఐటియుసి నాయకుడు జూపాక రాజేష్ , సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**మొదటి పేజీ తరువాయి...**

ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరిచేలా కృషి చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్, ఎ ఐ, ఎ ఐ ఎ ఎక్స్ కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యా ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. యు డైస్ పోర్టల్ లో పాఠశాలలకు, విద్యార్థులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నమోదు చేయాలని తెలిపారు. తరగతి గదిలో సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఆయా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల వైపు విద్యార్థులను ఇప్పటి నుండి సన్నద్ధం చేయాలని, ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పంపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు ఉదయ్ బాబు, ఉద్ధవ్, హనుమంతు, దేవాజి, మధుకర్, శ్రీనివాస్, అబిద్ అలీ, మండల విద్యాధికారులు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు, తెలంగాణ ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో జిఎం సిహెచ్పి పర్యటన

**బెల్లంపల్లి, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియాలో జిఎం(సి హెచ్ పి) కార్పోరేట్ రామ్మూర్తి శుక్రవారం రోజున పర్యటించారు. గోలేటి సిహెచ్పి ని పరిశీలించి అధికారులకు రవాణా, నాణ్యత విషయంలో సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా అన్ని విభాగాల అధిపతులతో సమావేశం



నిర్వహించారు. ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతను తెలుసుకున్నారు. గోలేటి జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి బెల్లంపల్లి ఏరియా అధికారులతో కలిసి సన్మానించారు. పూల మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డీజీఎం(ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 13వ తేదీ నుండి

## ప్రజావాణి కొనసాగింపు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల టౌన్ ,అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి




కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రౌడీ షీటర్ల ప్రవర్తనను ప్రతివారం పరిశీలించాలి

**- శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించే వారి వివరాలు తీసుకొని బైండోవర్ చేయాలి- విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధులు కీలకం - సన్మార్గంలో ఉన్న, ప్రవర్తన మార్చుకున్న రౌడీలపై, రౌడీ షీట్ ఎత్తివేసాల చర్యలు చేపట్టాలి - ప్రతి ఒక్క నిందితుడి వేలిముద్రలను సేకరించి నమోదు చేయాలి - ఎస్పీ అఖిల్ మహాజన్**




**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 141 కేసులలో 290 మంది నిందితులను అరెస్టు చేయగా వారి వద్ద నుండి దాదాపు 40 కిలోల గంజాయి 2200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన పండించిన వ్యాపారం చేసిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలతో అణచివేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని పండించిన వారు చట్ట ప్రకారం జైలుకు వెళ్లాల్సిందే అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రౌడీలు సస్పెక్ట్ లు ప్రతివారం తనిఖీ చేస్తూ వారి కదలికలను పరిశీలించాలని, ఎలాంటి సందర్భంలోనైనా అమాయకులను, ప్రజలను హింసించిన, మోసం చేసిన, దౌర్జన్యం చేసిన వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నమోదైన రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో ఉన్న వారిపై రౌడీ షీట్లు ఎత్తివేసే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం నందు విలేజ్ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరిస్తారని గ్రామాలలో జరుగు రాజకీయ అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని సేకరించి ముందస్తు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న గన్ లైసెన్సుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నేరం చేసిన ప్రతి ఒక్క నిందితుని వేలిముద్రలను నమోదు చేసి ఆన్లైన్ నందు రికార్డు చేయాలని సూచించారు. గతంలో తరచూ నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్లు చేస్తూ కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విదేశీ ఉద్యోగ అవకాశాలకు

## దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**మంచిర్యాల,అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం/అర్ధ నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో వివిధ పాత్రలలో 1 వేయి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని, హెూటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా/డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజనం, బీమా అందించడం జరుగుతుందని, చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పనిం 45 నిమిషాల విరామం, అదనపు పని గంటలకు అదనపు వేతనం ఉంటాయని, ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్ ను tomcom.resume@gmail.com కు ఈ – మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు 9440052081, 9440051452 నంబర్లు, వెబ్ సైట్ www.tomcom.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దస్తూరాబాద్ మండలంలో సురక్ష సాచురేషన్ కార్యక్రమం

**దస్తూరాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో, శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉట్నూర్ ఐబి చౌరస్తాలో వివిధ బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో

## నిరసన కార్యక్రమం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ లోని ఐబి చౌరస్తాలో వివిధ బిసి కులాల సంఘుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తామంటూ జీవోను తీసుకువచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తున్నామంటూ ఎలక్షన్లకు వెళ్లడం అనంతరం అగ్ర కులానికి చెందిన నాయకులు హైకోర్టుకు వెళ్లడం కోర్టు స్టే విధించడం ఇదంతా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను ఆడుకునే విధంగా చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అగ్రకులాలకు చెందిన నాయకులు ఎంత మంది మినిస్టర్లు ఉన్నారు బీసీలకు సంబంధించిన మంత్రులు ఎంతమంది ఉన్నారో దీనికి నిదర్శనం ఈ ప్రభుత్వంలో కనబడుతుంది కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ కుల



నాయకులు పాల్గొనడం జరిగింది బీసీల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. బింగి వెంకటేష్ కొండేరి.రమేష్ సిపతి లింగాగౌడ్ కడిగే రాజేశ్వర్ కందుకూరి రమేష్ వేద ప్రకాష్ బొడ్డు కిరణ్ మరికంటి నారాయణ సాల్గర్ రవీందర్ శ్రీకాంత్ పొన్నం జగన్ చింతల రమణ కాల్వ రవి ఉగ్గే విజయ్ పొన్నం సాయి మరియు తదితరు నాయకులు పాల్గొన్నారు

# అక్టోబర్ 12 వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం అదనపు కలెక్టర్ కార్యాలయం, పెన్ గంగ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ




ఈ చట్టం పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆర్టిఐ చట్టం ను సమర్ధవంతంగా నిర్వహించాలాన్నారు. సమాచార హక్కు చట్టం, 2005, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందని ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు ఆర్టిఐ వారోత్సవాలు జరుగు తాయన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో



పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఉంటారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార క్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

## - బెల్లంపల్లి ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి

**రెబ్బెన, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

క్రీడా పోటీల ద్వారా పలు ప్రాంతాల వ్యక్తుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని బెల్లంపల్లి ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి అన్నారు. (డబ్ల్యూపిఎస్-జిఏ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం



గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో నియర్ బై బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుడు ప్రకాష్ రావు, ఏఐటియుసి నాయకుడు జూపాక రాజేష్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

నేడు అనగా శనివారం 11 అక్టోబర్ 2025 రోజున ఆర్కే 6 విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఈ క్రింది ఏరియాలలో అంతరాయం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఆర్కే 6 గుడిసెలు, శ్రీరాంపూర్ కాలనీ, శ్యామ్ నగర్, సంఘం మల్లయ్య పల్లి, కృష్ణ కాలనీ, లక్ష్మీ నగర్, సుభాష్ నగర్, గాంధీనగర్ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.



## సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెడితే

## చట్టరీత్యా చర్యలు తప్పవు - సీఐ ప్రేమ్ కుమార్

**కాగజ్నగర్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచితమైన పోస్టులు పెట్టి కుల, మత, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు



రెచ్చగొట్టే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని కాగజ్‌నగర్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి మతాలు, కులాల, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, వ్యక్తిత్వ హనానికి పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కొమురం భీం జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. ఇందుకు ఒక పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా నియమించి, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బతింటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలనీ ఆయన అన్నారు.

## స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా

## భీమా సేవలని ఉపయోగించుకోవాలి

**దస్తురాబాద్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**


మండలంలోనీ ఆకొండపేట గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిస్టిక్ మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు బీమా పథకాల గురించి సైబర్ మోసాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరు బ్యాంకు వారు అందిస్తున్న బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు వ్యక్తిగత రుణాలు పొంది అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ ప్రశాంత్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



## ప్రమాదపుటంచున ప్రయాణికుల ప్రయాణం

**కడెం, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ నుండి తర్లపాడ్ మీదుగా కడెం వెళ్ళే దారిలో గాంధీ నగర్ వద్ద గల రెంకొన వాగు పై కట్టిన బ్రిడ్జి పై నుండి రాక పోకలు సాగిస్తున్నారు. అయితే అధికారులు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు పై ఇటీవల కురిసిన



భారీ వర్షాలకు దారి గుంట వాహనాలు నడిసి, మట్టి రోడ్డు పూర్తిగా గుంతలుగా మారి ప్రయాణానికి చాలా ఇబ్బంది కరంగా మారింది. ఆ చోటుకి రాగానే ప్రయాణికులు ప్రయాణం ప్రమాదకరం అని తెలిసిన కూడా ప్రయాణించాల్సి వస్తుందని అంటున్నారు. ఆదమరిచి ప్రయాణిస్తే పక్కన ఉన్న వాగులో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని ప్రయాణికులు అంటున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే నాయకులు, అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డును భాగుచేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్

**ఉట్నూర్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ లో గల అదనపు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా అదనపు వైద్యాధికారి డా. మనోహర్, డా. సాధన లతో కలిసి వైద్యాధికారులు, సూపర్ వైజర్ లతో మాతా శిశు సంరక్షణ, గర్భవతుల నమోదు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భవతులను



గుర్తించి సరైన వైద్యం అందించడం, హిమోగ్లోబిన్ శాతాన్ని పెంపొందించడం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణుల వివరాలను నమోదు చేసి సమయానుసారంగా వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, మందులు అందించాలని తెలిపారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి వైద్య సేవలు అందించడం, తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని, ఐరన్ ఇంజక్షన్లు అందించడంతో పాటు హై రిస్క్ గర్భవతులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ సి డి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు ఎన్ సి డి కార్యక్రమంలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులు ఉన్నవారిని గుర్తించి పోర్టల్ లో నమోదు చేయాలని, క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష శాతం పెంచాలని, అనుమానితులకు ఎక్స్ రే చేయించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డా. సుమలత, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డా. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బిజెపి పార్టీలు రాజకీయ నాటకాలతో..

## బీసీలకు అన్యాయం చేస్తున్నాయి

## - ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్,బిజెపి పార్టీలు రాజకీయ నాటకాలతో.. బీసీల రిజర్వేషన్లకు అన్యాయం చేస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి




అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించకుండా, కేవలం జీవో-9 ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నం చేయడం బిసి వర్గాలను మోసం చేయడమే అని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బిజెపి పార్టీ ఇద్దరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన నాటకాల పరిణామమే, నేడు బీసీలకు జరిగిన అన్యాయమని ధ్వజమెత్తారు. ఈ అప్రజాస్వామిక చట్ట విరుద్ధమైన చర్యలపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై పూర్తి చట్టబద్ధత కల్పించి పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి ముందు

## వైద్య ఉద్యోగుల మౌన దీక్ష

**ఖానాపూర్, అక్టోబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్, నర్సులు, ఇతర సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘు ఉప ప్రధాన కార్యదర్శి కుమారం శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి (సి హెచ్ సి) ముందు శుక్రవారం మౌన దీక్ష చేశారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాసాచారి అన్నారు. గత అనేక సంవత్సరాలుగా వేతనాలు సరైన సమయంలో రావడం లేదని, ఒకటవ తేదీన కాకుండా ప్రతినెల ఒకటి రెండు వారాలు మించి రావడం తమకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సిబ్బంది ఆవేదన చెందారు. అహర్నిశలు వైద్య వృత్తిలో సమయం సందర్భం లేకుండా కృషి చేస్తున్న, తమ వేతనాలు మాత్రం సక్రమంగా చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటి నుండి అయినా ప్రతి నెల ఒకటవ తేదీననే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంశీ మాధవ్, సాయి కృష్ణ సుధీర్, శైలజ, మమత, ఉపేంద్ర, కల్కి, దివ్య తో పాటు నర్సింగ్ గ్రేడ్ వన్ శ్రీమతి నెరి మనీ స్వరూప, శబ్నం సిస్టర్స్ మమత, సుజాత కిరణ్ మయి, భాగ్యలక్ష్మి, కావేరి, వెంకటమ్మ, షఫీనా తదితరులు పాల్గొన్నారు.

